# Veda Boomi Idi Darma Boomi idi

Singer: Vijaya Vipanchi

## TELUGU

వేదభూమిది ధర్మభూమిది కర్మభూమిరా  సోదరా
ఇది వైరి శిరముల  బంతులాడిన వీర విక్రమ సీమరా
ఇది  వీర విక్రమ సీమరా

విశ్వ జేతను నేనేయనుచు విర్ర వీగిన అలెగ్జాండరు
మస్తకమ్మును వంచిన పురుషోత్తమ్ముని పుట్టిల్లురా
పురుషోత్తమ్ముని పుట్టిల్లురా   || వేదభూమిది ||

ప్రాణ భిక్షను విస్మరించిన కృతఘ్నుండా ఘోరికే
ఘోరి కట్టిన పృధ్వీ రాజు ఘనతకెక్కిన సీమరా
ఇది ఘనతకెక్కిన సీమరా || వేదభూమిది ||

కల్ల మాటలతోనే జాతిని కొల్లగొట్టిన తెల్ల వారికీ
బల్లెమై ఎదలోన దిగే మన వీర ఘాన్సి చూడరా
మన వీర ఘాన్సి చూడరా || వేదభూమిది ||

 భగత్ సింగ్ ఆజాదు శేఖరు అల్లూరి కన్నె గంటి
వేల వీరుల ప్రాణ త్యాగము తెచ్చే స్వాతంత్ర్యమ్మురా
మనకిచ్చే సౌభాగ్యమ్మురా || వేదభూమిది ||

Generated by Vijayavipanchi